నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 37 | సోమవారం, 06 జూలై 2026 | పేజీలు - | వెల : 3/-






• మెట్రో ఫేజ్-2

# రేవంత్ రెడ్డి లేఖాస్త్రం

**వాస్తవ తెలంగాణ** హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, మనోహర్ లాల్ ఖట్టర్ కు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి లేఖలు రాశారు. గత నెలలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదని లేఖలో పేర్కొన్నారు. మెట్రో రైలుపై అధ్యయన బాధ్యత లుఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని సీఎం కోరారు. షరతులు, విధివిధానాలు వెంటనే ఖరారు చేయాలని కోరారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 గురించి వివరించారు. మెట్రో ఫేజ్ 2కు కేంద్ర ఆమోదం వేగవంతం చేయాలని అభ్యర్థించారు. మెట్రో ఫేజ్ 1 స్వాధీనం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ క్యాపిటల్స్‌కు వెంటనే బాధ్యతలు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. జాప్యంతో మెట్రో ఫేజ్ 2 వ్యయం పెరిగే ప్రమాదం అవకాశం ఉందని వెల్లడించారు. కేంద్రం జోక్యంతో ప్రక్రియ వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు.

### కేంద్రప్రభుత్వం తక్షణ ఆమోదం ఇవ్వాలి..

అలాగే, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2కు కేంద్రప్రభుత్వం తక్షణ ఆమోదం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 1 స్వాధీనం, ఫేజ్ 2 విస్తరణపై కేంద్రంతో రాష్ట్రం చర్చలు జరిపిందని చెప్పారు. మెట్రో ఫేజ్ 1 విలువనిర్ధారణకుఎస్‌బీఐ క్యాపిటల్స్‌ను నియమించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదించింది. ఫేజ్ 1 రుణాల రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాపిటల్స్ పరిశీలించనుంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2కు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కోరారు.

కేంద్రంపై ఒత్తిడి నిర్ణయాల్లో జాప్యంపై సీఎం ఆందోళన అనుమతుల ఆలస్యంతో పెరుగుతున్న ఆర్థిక భారం

### ఫేజ్-2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియ కూడా ఆలస్యం..

ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలులో జాప్యంపై సీఎం రేవంత్‌రెడ్డిఆందోళనవ్యక్తంచేశారు. ఎస్‌బీఐ క్యాపిటల్స్‌కు బాధ్యతలు అప్పగించడంలో ఆలస్యం జరుగుతోందని సీఎం వ్యాఖ్యానించారు. ఫేజ్ 1 స్వాధీనం ఆలస్యంతో మెట్రో నిర్వహణపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని అన్నారు. ఫేజ్ 2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియ కూడా ఆలస్యమవుతోం దని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఆలస్యం కారణంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఎస్‌బీఐ క్యాపి టల్స్‌కు వెంటనే బాధ్యతలు అప్పగించాలని కేంద్రాన్ని కోరారు సీఎం రేవంత్‌రెడ్డి. మెట్రో ఫేజ్ 1 స్వాధీనం, ఫేజ్ 2 విస్తరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర రవాణా అభివృద్ధికి మెట్రో విస్తరణ అత్యంత కీలకమని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడుగులు వేయాలని సీఎం సూచించారు.

# బీజేపీ, బీఆర్‌ఎస్‌వి చిల్లర రాజకీయాలు

**నిజామాబాద్:వాస్తవ తెలంగాణ న్యూస్** బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలవి చిల్లర రాజకీయాలని, వారికి ప్రజలే బుద్ధి చెబుతారని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. పేదలు సన్నబియ్యం తింటే ఆ పార్టీలకు కడుపు మండుతుందని ఆరోపించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలో పలు అభివృద్ధి పనులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ డీ తండా నుంచి ఇందల్‌వాయి మండలం వెంగల్‌పాడ్ తండా వరకు, కేకే తండా నుంచి మేఘ్యా నాయక్ తండా వరకు మధ్య బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిర్మన్‌పల్లిలో రూ. 5కోట్ల వ్యయంతో నిర్మించిన తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో వ్యవహరించకుండా చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మంత్రి విమర్శించారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్‌ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందనీ, బీజేపీ మతం, కులం పేరుతో సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రోడ్లు, విద్య, గిరిజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో వరుసగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అంతకుముందు వెంగళ్‌పహాడ్ సర్పంచ్ లావుడ్య మేన గంగాధర్, ఉప సర్పంచ్ మహిపాల్ నాయక్,



కేకే తండా సర్పంచ్ లక్ష్మి వెంకట్రాం, తిర్మన్‌పల్లి సర్పంచ్ చింతల కిషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే భూపతిరెడ్డికి పూలతో ఘన స్వాగతం పలికారు.

తిర్మన్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రిని, ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా పాటలపై విద్యార్థినులతో కలిసి మంత్రి సీతక్క బంజారా జానపద గీతాలకు నృత్యం చేసి అందరినీ ఆకట్టుకున్నారు.

# గిరి నగర్ డివిజన్ లో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ చింతల్ సర్కిల్ పరిధిలోని 283 గిరి నగర్ డివిజన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం గిరి నగర్ డివిజన్లో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని స్థానిక బూతు లెవల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును పరిరక్షించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు..... ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్వ వేంకట రమణ, జయరాం, షాకీర్, చోటు, శ్యామల, సాయమ్మ, వసంతమ్మ, అబ్దుల్ రౌఫ్, అబ్దుల్ రషీద్, రిజ్వాన్, చోటు, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారం ఆర్ ఎల్ నాగర్ లో చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ షాప్ ను ప్రారంభించినా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ 5 పరిధిలోని ఆర్ ఎల్ నగర్ లో చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ షాప్ ను నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, ముప్పు శ్రీనివాసరెడ్డి, సత్యం సాగర్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, నిమ్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# అందరికి సమాధానమిద్దాం..



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుపై ఎన్నికల కమిషన్ వద్ద వ్యక్తమవుతున్న అభ్యంతరాలన్నింటికి సమాధానమివ్వాలని టీఆర్ఎస్ నిర్ణయించినట్టు తెలిసింది. ఆ పేరును ఉపయోగించడంపై ఇప్పటికే రెండు రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయగా వాటికి వివరణ పంపించారు. మరోసారి శుక్రవారం టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సమావేశమై న్యాయ నిపుణులతో చర్చించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తెలంగాణ రాజ్య సమితి, అలాగే నాందేడ్ కు చెందిన మరో రాజకీయ పార్టీ వ్యక్తం చేసిన అనుమానాలు, అభ్యంతరాలకు కవిత తరపున న్యాయవాదులు సమాధానాలు చెప్పినట్టు సమాచారం. అదే సమయంలో ఒక్కొక్కరుగా ఎవరెవరు ఏయే అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేశారో చెబితే వాటన్నింటిని ఒక్కొక్కటిగా నివృత్తి చేస్తామని టీఆర్ఎస్ తరపున ఎన్నికల కమిషన్ కు లేఖ రాసినట్టు తెలిసింది. ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ నుంచి లేఖ రాసి రెండు, మూడు రోజులవుతుందనీ, దానిపై ఈసీ స్పందన రాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈసీ స్పందన వచ్చాక ఆ విషయంలో ఏం చేయాలనే దానిపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. అప్పటికీ టీఆర్ఎస్ పేరును వాడుకోకుండా అడ్డుపడితే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్మయానికి వచ్చారు. న్యాయపోరాటానికి వెనుకాడకుండా సాధించుకోవాలని పట్టుదలతో ముందుకెళ్తున్నారు. ఈ విషయంలో ఒక పార్టీ పేరును పెట్టుకునేందుకు ఉన్న చట్టపరమైన అంశాలపై కవిత న్యాయవాదులతో కూలంకుషంగా చర్చించారు. అయితే, ఇప్పటికే టీఆర్ఎస్ పేరును కాకుండా మరో మూడు పేర్లను సూచించాలని కోరుతూ ఈసీ నోటీస్ పంపించిన విషయాన్ని పార్టీ వర్గాలు ధృవీకరించడం లేదు.

# బోనాల పండుగకు.. చేతి వత్తుల మేళా

- 16 నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో ప్రారంభం
- చేతివృత్తుల ఉత్పత్తులు కొనుగోలు చేయాలి
- కళాకారులను ప్రోత్సహించాలన్న మంత్రి పొన్నం





**వాస్తవ తెలంగాణ** అషాఢ బోనాల మహోత్సవాల సందర్భంగా ఈనెల 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ (పెద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన) రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన-అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నేత, కంసాలి, మేదరి, తోలు కళాకారులు, బుట్టల తయారీదారులు, రాతి శిల్పులు తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకాశం ఈ మేళా ద్వారా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బోనాల సందర్భంగా అవసరమయ్యే మట్టి బోనం కుండలు, మట్టి దీపాలు, వెదురు బుట్టలు, గంపలు, పూజా సామగ్రి, పిత్తళి, రాగి పాత్రలు, కలశాలు, పూల దండలు, తోరణాలు, బోనం అలంకరణ వస్తువులు, డప్పులు, డోలు తదితర సంప్రదాయ వస్తువులు మేళాలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

### వృత్తిదారులకు ఆదాయం పెంచే మార్గం..

చేతివృత్తి కళాకారులకు మార్కెట్ కల్పించి వారి ఆదాయాన్ని పెంచడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరింత ఎక్కువ మంది కళాకారులకు అవకాశం కల్పిస్తూ అధిక సంఖ్యలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు ఈ మేళాను సందర్శించి చేతివృత్తుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారుల కుటుంబాలకు అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా మేళాలో పాల్గొంటారని తెలిపారు.

# జగదాంబ అమ్మవారి,సేవాలాల్ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

**కోమటిపల్లి తండాలో ఆధ్యాత్మిక శోభ.. ప్రత్యేక పూజలు చేసిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి**




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** జగదాంబ అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తండాలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ జగదాంబ–– సేవాలాల్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలుగా ఉండటమే కాకుండా సమాజంలో ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. జగదాంబ అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను అభినందించిన ఆయన, భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత రావు, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్య రెడ్డి, మద్దెల.రమేష్, కొక్కుప్రవీణ్, ఎస్ కె అహ్మద్, నర్సారెడ్డి, బిక్షపతి, అందే కొండల్ రెడ్డి, సంగు స్వామి, మావురం రాజు, రవి సెట్, నగేష్ పాతూరి సిద్ధ రాములు, మెట్టు యాదగిరి, గొల్ల రాజు, నవత్ మహేష్, మధు సతీష్, మద్దూరి భాను, శ్రీకాంత్ సల్మాన్, ప్రసాద్, గణేష్, తాండ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో 12వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు పులిమామిడి మమత రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని 12వ వార్డును అన్ని రంగాల్లో పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. 12వ వార్డులో తాగునీటి సరఫరా అంతర్గత సీసీ రోడ్లు యూడీసీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ వీధి విద్యుత్ దీపాలు ఐమాక్స్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ పచ్చదనం పెంపు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమస్యను గుర్తించి దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ప్రజల సహకారంతో 12వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సూచనలు సలహాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. 12వ వార్డు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తామనిటిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గన్న మార్గదర్శకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పులిమామిడి మమత రాజు స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ వైద్యం ప్రసాద్, గణేష్, 12వ వార్డు ప్రజలు జబ్బార్ ఫహీం చోటు రాము అనిల్ గుణాకర్ పాశ పటేల్ రామ స్వామిరాఘవేందర్ పోల గణేష్, సోమ శంకర్ గోనె క్రిష్ణ, చింతకింది హన్మంతు మొదలగు వారు పాల్గొన్నారు.

# చేతకాకపోతే కెసిఆర్ కు అప్పగించండి: మాజీ మంత్రి కేటీఆర్!

**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్**



**ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా:జులై 05** కన్నెపల్లి పంపు హౌస్ నుంచి లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా కిందికి పోతుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పోలీసుల ఆంక్షలు, అడుగడు గునా ఎదురైన అడ్డంకులను అధిగ మించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు చేరు కున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఉదయం 8 గంటల కు బయలుదేరిన తమను పోలీసులు అడుగడుగునా అడ్డుకోవడంతో 3 గంటల్లో చేరుకోవా ల్సిన ప్రయాణానికి మధ్యాహ్నం 3 గంట ల సమయం పట్టిం దని మండిపడ్డారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా దగా పడ్డ తెలంగాణకు నీళ్లివ్వాలని కేసీఆర్ మహాయజ్ఞంలా కాళేశ్వరాన్ని నిర్మించారని, తాము ఇక్కడికి ఎవరినో నిందించడానికి లేదా? రాజకీయ కక్ష తీర్చుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరం బాసర నుండి గోదావరి పారుతు న్నా సమైక్య రాష్ట్రం లో తెలంగాణ ఎడారిలానే ఉండిపో యిందని, నీళ్ల కోస మే ఆనాడు ఉద్య మం చేశామని కేటీ ఆర్ గుర్తుచేశారు. పల్లం నుంచి నీటిని పైకి తేవచ్చుని, మనం కూర్చున్న చోట 90 అడుగుల ఎత్తులో నీళ్లు ఉన్నా యని కాళేశ్వరం నిరూపించిందన్నారు. కాంగ్రెస్ నాయకులు గతంలో తుమ్మిడిహట్టి దగ్గర కడతామని ప్రజల ను మభ్యపెట్టారని, ఆనాడు మహారాష్ట్ర కు 152 మీటర్ల ఎత్తు పెంచవద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వమే లేఖ రాసిందని గుర్తుచేశారు. కానీ, కేసీఆర్ జల దౌత్యం జరిపి, మూడున్నరే ళ్లలో చర్యలు తీసు కుని, గోదావరిలో ఎప్పుడూ నీళ్లుండే లా కన్నెపల్లి దగ్గర ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించారన్నారు. ఈ భారీ ప్రాజెక్టులో ఒక బ్లాక్‌లో రెండు పిల్లర్లు కుంగితే కూలేశ్వరం' అంటూ కాంగ్రెస్ నేతలు కుట్రపూరిత ప్రచా రం చేస్తున్నారని కేటీఆర్ ధ్వజ మెత్తారు. ఎన్నికల ముందు పిల్లర్లు కుంగిన ఘటనపై తమకు కూడా అనుమానాలు ఉ న్నాయన్నారు. రెండు పిల్లర్లు కుంగిన బ్లాక్ పునర్నిర్మాణానికి కేవలం రూ. 400 కోట్లు మాత్రమే అవుతుందని, అది కూడా ప్రభుత్వంపై ఒక్క పైసా భారం పడకుండా నిర్మాణ సంస్థే పూర్తి చేస్తానని చెప్పినా ప్రభుత్వం పనులు చేయడం లేదని ఆరోపించారు. చేతకాకపోతే కేసీఆర్‌కు అప్పగించండి.. రాజకీయం చేయడానికి ఇక్కడి కి రాలేదు కెసిఆర్, పట్టుదలతో 141 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో కాలే శ్వరం ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. మహబూబ్నగర్, రంగారెడ్డి, జిల్లాలు మినహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందుతుం దని, వర్షాలు కురవకపోయినా కన్నెపల్లి వద్ద నీరు ఎప్పుడు నిలువ ఉంటుందని అన్నారు. మీకు చేతకాకపోతే కేసీఆర్ కు కాళేశ్వ రం ప్రాజెక్టు అప్పగిస్తే తెలంగాణ మొత్తానికి నీరు అందిస్తారన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్‌లో ఆదివారం ఔరంగాబాద్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగన్నగారి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ దంపతుల కుమార్తె నందిని వివాహం నరేష్ గౌడ్‌తో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జులై 2న పెళ్లి జరిగిన సంతోష్ కుమార్ గౌడ్ నివేదితకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ బీమరి కిషోర్, నాయకులు లింగారెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి, రమేష్ గౌడ్, వెంక గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఉప సర్పంచ్ రవికుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్, వుల్కల్–** వుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ చాకలి సోమయ్య–– నిర్మల గార్ల కుమారుడు చాకలి ఉపేందర్.–– అనంతలక్ష్మిల వివాహం పద్మ పాపిరెడ్డిల ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ఉప సర్పంచ్ రవికుమార్ తన స్నేహితులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో గణపతి. యాదగిరి. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం చైర్మన్ గా కుమార్ యాదవ్ నియామకం



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ నూతన చైర్మన్ గా కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం ఆలయ ఆవరణలో ధర్మకర్త వెంకటేశ్వరరావు (వీడియోరావు) నూతన కమిటీ చైర్మన్, సభ్యులను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తామని వారు చెప్పారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు, మాజీ కమిటీ సభ్యులు ఉన్నారు.

# విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య కు రోటరీ ఇంటర్నేషనల్ అవార్డు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య కు రోటరీ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది డి అంజయ్య మండల విద్యాధికారిగా పదవి విరమణ చేసిన తరువాత రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరలో సభ్యునిగా చేరి చురుకుగా రోటరీ కార్యక్రమాలు రక్తదానం చేస్తూ రక్తదానం చేస్తూ రక్తదానంపై అవగాహన కల్పిస్తు బాల కార్మికులను బడి బయట పిల్లలను బడిలో చేర్పిస్తున్నారు. విటినంటిని గుర్తించి అవార్డు ప్రకటించారు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ డి అంజయ్య ను అభినందిస్తూ ఇంక పేద ప్రజలకు సహాయం సేవలందించాలని తెలిపారు ఈ అవార్డు రావడానికి సాహసించిన రోటరీ సభ్యులకు డి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ మంజీర సంగారెడ్డి అధ్యక్షులు కిషన్ కార్యదర్శి కమలాకర్ రాజు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాదొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారుఈకార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి డాక్టర్ శ్రీహరి పుష్ప నగేష్ లాడే మల్లేశం లాడే బాలు, పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుకార్యకర్తలు, తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# కపిల్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో బలవుతున్న అమాయకులు



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలంలోని దామర్ గిద్ద వద్ద ప్రధాన రహదారి పక్కన 40 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న కపిల్ ఫార్మ్ అనేది ఫార్మ్ ల్యాండా? లేక వెంచరా? అనే అనుమానం కలుగుతుంది. నాగల్ గిద్ద మండలంలో గుంటల చొప్పున అంటూ గజాల చొప్పున భూమిని అమ్ముతున్న అక్రమ ఫార్మ్ ల్యాండ్లు ఎన్నో ఉన్నాయి. 5,10 ఎకరాలతో ప్రారంభించి వందల ఎకరాలలో భూములను కొనుక్కుంటూ వాటిని గుంటల చొప్పున విక్రయిస్తూ కోట్లాది రూపాయలను సంపాదిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యాపారా సామ్రాజ్యాలను విస్తరిస్తున్నారు. కొన్ని ఫార్మ్ ల్యాండ్ల యజమానులు ఫార్మ్ ల్యాండ్ల వద్ద ఎటువంటి బోర్డులు ఏర్పాటు చేయకుండా, అడ్రస్ లు పెట్టకుండా కేవలం గూగుల్ లో రంగురంగుల డిజైన్ లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అటువంటి వాటిలో కపిల్ ఫార్మ్ ఒకటి. ఫార్మ్ ల్యాండ్ యజమాని ఆన్లైన్ లో ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును, ఈఎంఐ సౌకర్యం ఉందని ప్రచారం నిర్వహిస్తున్నారు. కపిల్ యజమాని ఎటువంటి అనుమతులు లేకుండా కాటేజ్,షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. 170 కిలోమీటర్ల దూరంలోని ఫైనాన్సియల్ జిల్లా అంటూ,బీదర్ ఎయిర్ పోర్ట్ 20 నిముషాలు,60 కిలోమీటర్ల దూరంలోని నిమ్జ్ 30 నిముషాలు అంటూ,20 కిలోమీటర్ల దూరంలోని నారాయణఖేడ్ మున్సిపాలిటీ 5 కిలోమీటర్ల దూరం అంటూ తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారు. డిటిసిపి,గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా,10% గ్రామ పంచాయతీకి భూమి ఇవ్వకుండానే ప్లాట్స్ అమ్ముతున్నారు. తక్కువ ధరకే ప్లాట్స్,గుంట భూమి అంటూ,రంగు రంగుల ప్రచారం నిర్వహిస్తూ కొనుగోలు దారులను మోసం చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. ఇటువంటి అక్రమ లే అవుట్లు,ఫార్మ్ ల్యాండ్ల వల్ల నారాయణఖేడ్ ప్రాంతానికి చెడ్డపేరు వస్తుంది. అనుమతులు లేని అక్రమ ఫార్మ్ ల్యాండ్లు,వెంచర్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇటువంటి వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖేడ్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# నిజాంపేట అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

**రైతులకు అండగా ఉంటాం మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:-** మెదక్ జిల్లా నిజాంపేట మండల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. నిజాంపేట మండలానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే దానిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీహెచ్‌సీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులకే ప్రస్తుతం శంకుస్థాపనలు చేస్తున్నారని, రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. రామాయంపేట డివిజన్ ఏర్పాటుకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కృషి చేసిందని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గేరిగంటి అనూష భర్త లక్ష్మీనర్సింలు, పార్టీ కార్యకర్తలు పంపరి బెస్త శంకరయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు. నాగరాజు,మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ గేమ్ సింగ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజార్ రంజిత్ గౌడ్, నాయకులు వెంకటస్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్, పున్న వెంకటస్వామి,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ బండారి తిరుమల్, నరేందర్ నాయక్, పంపరి శివకుమార్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో నిర్లక్ష్యానికి గురైనా బీసీ బాలుర హాస్టల్..

**-చెత్తతో డంపింగ్ గా మారినా కన్నెత్తి చూడని అధికారులు.. అక్కల సురేష్..**



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్, నగరం డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్ నిర్లక్ష్యానికి గురై, ప్రస్తుతం చెత్త నిల్వగా మారిపోయింది. ఆ ప్రాంగణంలో చెత్తతో పాటు విసిరేసిన మద్యం సీసాలు కూడా కనిపిస్తూ, దుర్వినియోగం మరియు ప్రజల భద్రతపై తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వ ఆస్తిని వెంటనే శుభ్రం చేసి, భద్రపరచి, పునరుద్ధరించేందుకు తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్ మరియు స్థానిక పోలీసు శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలనీ అక్కల సురేష్ కుమార్ సామాజిక కార్యకర్త"తెలిపారు.

# ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

- కేటీఆర్ కాన్వాయ్‌లో జరిగిన ప్రమాదంలో ఎమ్మెల్సీకి గాయాలు
- కిమ్స్ ఆసుపత్రిలో కలిసి పరామర్శించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల
- రెడ్డి, ఉద్యమనేత జిన్నారం వెంకటేష్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు గాయాలు కావడంతో వెంటనే ఆయనను హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తెలంగాణ నాయకుడు జిన్నారం వెంకటేష్ గౌడ్ హుటాహుటిన కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ప్రజాసేవలోకి తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ నార్లాసురేష్



**వాస్తవతెలంగాణా డైలీ న్యూస్ బొల్లారం /.** మచ్చ బొల్లారంలో గత 26 సంవత్సరంల నుండి సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సేవా సమితి వ్యవస్థాపకులు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నార్లా సురేష్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యుమరేషన్ పారాలు పూరించడంలో ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని మరియు 18 సంవత్సరములు నిండిన తమ పిల్లలకు ఓటు హక్కు కలిగించాలని ఉత్సాహ పడుతున్నారు అటువంటివారిని గుర్తించి వారికి ఉచిత సేవలు అందిస్తున్నామని డాక్టర్ నా ర్ల సురేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి జితేందర్ ప్రకాష్ రాజ్ శివాని పాల్గొన్నారు.

# ఖేడ్ కు 204 కోట్ల నిధుల మంజూరు ఎమ్మెల్యే సంజీవరెడ్డి..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గానికి రూ 204.95 కోట్ల భారీ నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. ఆర్అండ్బి,హామ్ ద్వారా రూ. 137 కోట్లు, పంచాయతీ రాజ్ ద్వారా రూ 67.95 కోట్లు విడుదలైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గ సమగ్ర శ్రేయస్సు, గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యాల మెరుగుదలే ధ్యేయంగా ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని రోడ్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మొత్తం రూ. 204.95 కోట్ల అంచనా వ్యయంతో 29 రహదారి పనులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. గత కొంతకాలంగా నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా మారిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీటి మరమ్మతులు చేపడితే నారాయణఖేడ్ నియోజకవర్గ ముఖచిత్రం మారిపోతుందని, రవాణా ఇబ్బందులు తొలిగి ప్రయాణం సుఖమయం అవుతుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత శాఖల మంత్రులకు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఇట్టి పనులన్నింటికీ శంకుస్థాపనలు చేసి, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# మాజీ సర్పంచ్ గోపరి. నరసింహులు భార్య లక్ష్మిని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపరి. నరసింహులు సతీమణి గోపరి. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట స్థానిక నాయకులు కల్వకుంట సర్పంచ్ అందే. కొండల్ రెడ్డి నిజాంపేట మండల యూత్ అధ్యక్షులు మావురం. రాజు,సంగు. స్వామి రెడ్డిశెట్టి . రవీందర్ , పంపరి.నగేష్ రామాయంపేట నాయకులు మద్దెల. రమేష్ నర్సారెడ్డి మెట్టు.యాదగిరి, బిక్షపతి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం కోసం సెప్షల్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం - టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి పట్టణం లో 24 ,26 వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ ఆధ్వర్యం లో సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్ లో 1500 కు పైగా ఓటర్ల కు మ్యాపింగ్ తో ప్రక్రియ ను పూర్తి చేశారు. ఈ శిబిరాన్ని ఆదివారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సందర్శించారు. పూర్తి చేసిన ఫారాలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ పైన, మ్యాపింగ్ ఎలా చేయాలో తెలియని వారి కోసం ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో లతో పాటు మహమ్మద్ కుతుబుద్దిన్, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ ఖాజా, జహీర్, అజ్జు, ఆబెద్, హుజేఫా, జాహెద్, అద్దూ, ఇఫ్తేకర్, రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం లాంటిది మండల అధ్యక్షుడు నత్తి దశరథ్



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూలై 5** ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం లాంటివి అని చౌటకూర్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ అన్నారు ఆదివారం చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి గ్రామంలో గౌండ్ల జయమ్మ రామా నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ నిరుపేదలు బలహీనవర్గాలకు ఇంటి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు రెండో విడత పార్టీలకతీతంగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని దశలవారీగా మరిన్ని కుటుంబాలకు ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గోండ్ల జయమ్మ మహేష్ గౌడ్ ఘనంగా కాంగ్రెస్ నాయకులకు శాలువాలతో సన్మానించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పామేనా అంజమ్మ ఉప సర్పంచ్ మౌలానా నవాజ్ రసూల్ ఆలయ చైర్మన్ భానూరి లక్ష్మణ్ ఈశ్వర్ గౌడ్ రాజశేఖర్, మహేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలి

**7న కలెక్టరేట్ ఎదుట ధర్నా ఎన్పిఆర్డి జిల్లా ఉపాధ్యక్షుడు టి. యాదగిరి**




**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు బోధించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని ఎన్ పి ఆర్ డి. జిల్లా ఉపాధ్యక్షుడు టి. యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కిసాన్ భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు తగిన బోధనా సౌకర్యాలు లేకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో ర్యాంపులు లేకపోవడంతో వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని పాఠశాలల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ప్రత్యేక పాఠశాల మినహా ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు విద్య అందించే సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కే. కవిత, జి. వెంకటి, ఎన్. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శంకర్ పల్లి పట్టణానికి రానున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి పట్టణంలోని బీడీఎల్ బిడిఎల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన రోడ్ జంక్షన్ అభివృద్ధి పనులు మరియు గెట్టింగ్ మిషన్ ప్రారంభోత్సవానికి సోమవారం ఉదయం 10:30 నిమిషములకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు వస్తున్నట్లు శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రితోపాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, అనుబంధ సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కో- ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రకటనలో కోరారు.

# ఈనెల 13న కలెక్టరేట్ల ఎదుట నిరసన 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు ఆగస్టు నెలాఖర్‌లో రాష్ట్ర మహాసభలు**

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు. ఈనెల 13న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసి నిరసనలు తెలిపాలని కోరారు. 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో యాక్టింగ్ అధ్యక్ష?న్లలు పిల్లి రాంచందర్ అధ్యక్ష?త టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. జర్నలిస్టుల హెల్త్‌కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని అన్నారు . హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయడం లేదని వ్యాఖ్యానించారు. వెంటనే జర్నలిస్టులందరికీ నూతన హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల




స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడంతో కార్యాచరణ ముందుకు సాగడం లేదని తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు. అక్రిడిడేషన్ కార్డుల పంపిణీ ఆలస్యమవుతున్నదని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్‌పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తేచేశారు. జర్నలిస్టులకు పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు నెలఖారులో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు జూలై నెలఖారు వరకు అన్ని జిల్లాల మహాసభలు,

ఆగస్టు నెలఖారులో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని చెప్పారు. మహాసభలను విజయవంతం చేసేందుకు యాక్టింగ్ ప్రెసిండెంట్ పిల్లి రాంచందర్‌ను మహాసభ నిర్వహణకు ఆహ్వాన సంఘం కన్వీనర్ గా రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకుంది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, మానిక్ ప్రభు, గుడిగ రఘు, రాజశేఖర్, కార్యదర్శి సలీమ, చంద్రశేఖర్, నవీన్, అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ గ్రామాంలోని శ్రీ శ్రీ శ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరు ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ని శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం నిరంతరం అందిస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బట్ట పాల కృష్ణ, సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్,కుత్బుల్లాపూర్ కురుమ సంగం చైర్మన్, బి. నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నర్సింహా, రమేష్, సలహాదారులు ఎన్. పెంటయ్య, నగేష్, ప్రతాప్, అంజయ్య, సెలవోజీ జి,సత్తయ్య,అధ్యకులు, నార్లకంటి బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్రశేఖర్, బి యాదగిరి, సి నాగేందర్, ఎన్, విజయకృష్ణ,రామకృష్ణ జనరల్ సెక్రటరీ సి.మహేందర్,జాయింట్ సెక్రటరీ ఎన్. శంకర్, జి. మధు, ఎన్. బాలకృష్ణ, ఎన్. బీరప,ట్రేసురేర్, ఎన్. జగదీష్, మహిళా సెక్రటరీ కే.లక్ష్మి మరియు కురుమ సంగం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గోధుమకుంట లో ప్రజా సమస్యలను పరిశీలించినా జీవన్ రెడ్డి,.

## -త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానాన్న జీవన్ రెడ్డి.



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ గోధుమకుంటలోని శివసాయి కాలనీలో కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి , వంగేటి పర్వత్ రెడ్డి పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులతో సమావేశమై సమస్యలపై వివరంగా చర్చించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ అధ్యక్షులు వేణుగోపాల్ , ఉపాధ్యక్షులు ప్రసాద్ , ఆల్ కాలనీస్ జాయింట్ సెక్రటరీ రామకృష్ణ , శివసాయి కాలనీ అధ్యక్షులు సంజీవ్ పాల్గొని కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

# గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఇరుగు రాధాకృష్ణ నియామకం







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** హైదరాబాద్, జూన్ 30: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన డివిజన్ అధ్యక్షుల నియామకాలను అధికారికంగా ప్రకటించారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తొటకూర వజ్రేష్ యాదవ్ సిఫారసు మేరకు ఈ నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకాలలో 284--గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఇరుగు రాధాకృష్ణ నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, ప్రజా సేవా దృక్పథం, కార్యకర్తలతో సమన్వయం, పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇరుగు రాధాకృష్ణ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డికి,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించి, ప్రజలకు మరింత చేరువయ్యే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794